శ్రీ [illegible]

వేదాంతము

శ్రీ
చన్నమల్లేశ్వర శతకము.



ఇయ్యది

శివభక్తులకు నత్యంతోపయోగమగునటుల

గంగాధర కవివర్యునిచే రచియింపఁబడి

వే. రామారావుగారిచే పరిష్కరింపబడి

జూలూరి శ్రీరాములుగారిచే ప్రకటింపబడినది.

రామా ముద్రాక్షరశాల ఏలూరు.

1924

శ్రీ

చెన్నమల్లేశ్వర శతకము

ఇయ్యది

భక్తులకు నిత్యంతోపయోగకర గుణముల

గంగాధర కవివర్యునిచే రచియింపఁబడి

ఎ. రామారావుగారిచే పరిష్కరింపబడి

రావుగారి శ్రీరాములుగారిచే ప్రకటింపబడినది.

రామా ముద్రాక్షరశాల యందు

ముద్రింపబడెను.

1924

శుభమస్తు.

శ్రీసాంబశివాయనమః.

* పున్నాగరాగం-అటతాళము. *

ఏలాగువలచితివీ యీజంగమయ్యాను నే మమ్మ
ద్రమరాంబికా॥ బాలారోసిబుద్ధి బంగారమాయెతేను -
వాలాయముగయీబిచ్చగానినీవు॥ ఏలా॥ నేలాటివాడే
గోచిపెట్టినలేదాట - యెద్దెక్కిదిరుగూనటే - కాలాసర్ప
ములతోనుగలసిమెలసునాట - గరళాము తిన్నాడటే -
పాలుపొందు పులితోలుగప్పుకు పేరితభూముల దిరుగు
నటే - చాలాగాభూతపిశాచగణములతోటి - సహవా
సమేకాదటే - జోలిగప్పిరచంకబెట్టుకు జోగివలెదేశ
ములందిరుగుచు - మాలకన్నడిచేత యెంగిలి మాంసమే
భక్షించినాడట॥ ఏలా॥ గుట్టుగుణములేని కుక్షింభ
రుండట కులగోత్రములులేవటే - పుట్టుదారిద్రుడై బూాతి

భూసుకు బుజ్జెలోనే తినునటే॥ సే.లా॥ పిట్టవ్వగారింట
పిట్టంతాతిని పెట్టి - తట్టా మోసెనటే - ఘట్టిగా జాలారి
కన్యను పట్టి తీసుక వచ్చి తల పై బెట్టుకొని నే - అదితనకు
లోపల చుట్టమని తామిట్టిపడునటే॥ సే.లా॥ ధారుణిలో
నొక్క తపసిచేతను మూడు తన్నులుబడ్డాడటే - పా
రుబోతట వెర్రిబాగులాడట బహుతామసపువాడటే -
కోరిఅడపమందుకొని మూడసంబికి కుంటునడచెనటే॥
సేలా॥ మూనుమపలుచువచ్చి శ్రీగిరిమందిరుడు చామర్తి
లక్ష్మీనారసింహుని హృదయమందున నాటుకొని యెడ
బాయలేడట॥ సేలాగువలచితివి యీజంగమయ్యను
సోమమ్మ భ్రమరాంబికా॥

చన్నమల్లేశ్వర శతకము.

* సీసపద్యములు. *

శ్రీమన్మహాదేవసృష్టిసంరక్షణ దక్షాధ్వరధ్వం
సధవళవర్ణ । నందివాహనయీశ నాగేంద్రమాయూర
కందర్పసుందరకలుషదూర । కైలాసగిరినాథ కనకాద్రికో
దండ కారుణ్యనిధిభక్తకల్పవృక్ష - గంధర్వగీర్వాణగరు
డకిన్నరయక్ష సిద్ధవిద్యాధర సేవితాత్మ - పార్వతీప్రాణ
నాయకభవ్యచరిత - భగణలయకాలరుద్ర కృపాసము
ద్ర - సర్వగుణధామ శ్రీశైలసార్వభౌమ - చన్నమల్లేశ
శివలింగ శరణు శరణు॥ ౧॥ కడునొప్పు వేదముల్ ఘన
తురంగంబులు వసుమతీచక్రంబు వరరథంబు - వేయు
మోములవాడు వేయాధిపుడునారి కొమరొప్పు బంగారు
కొండయిల్లు - ధీరత్వమున బ్రహ్మదేవుండు సారథియం

బుజాత్ముడు దివ్యమైనశరము - యేకమై దేవతానీకంబు
భృత్యులు భానుండు చంద్రుండు బండికళ్ళు - అట్లుగా
వించి లోకవిఖ్యాతముగను - త్రిపురములు ద్రుంచి మిం
చినదివ్యమూర్తి-సర్వగుణధామ శ్రీశైలసార్వభౌమ॥ ౨॥
కాశీస్థలంబున కారుణ్యమూర్తివై శిష్యవర్గములరక్షిం
చిమించి - జగతిలో ప్రత్యక్షశంభుడై విలసిల్లి - విభూ
తిపురమందు వినుతికెక్కి - అంగ వంగ కళింగ బంగాళ
నేపాళ - కర్నాటభూముల ఘనత కెక్కి - సృష్టిలో శ్రీ
శైల సింహాసనంబున మల్లికార్జునలింగ మైనమూర్తి -
భక్తమందార శ్రీగురుబసవదేవ - సద్గురుస్వామినిను నే
సన్నుతింతు॥ సర్వ॥ ౩॥ శ్రీవినాయకునాత్మ సేవించి భా
వించి బహువిధంబులగోరి బ్రస్తుతించి - భద్రకాళీపతి
ప్రాణనాయకుడైన - వీరభద్రేశ్వరు వినుతి జేసి - విలు
విద్యదీక్షాప్రవీణుడై విలసిల్లు - తారకాసురవైరి తలచి
తలచి -కరుణాసముద్రుడై కాశిలో నెలకొన్న కాలభైర
వుపాదుకలకు మొక్కి - మరియుభృంగీశ్వరుని దివ్యమ

హిమ లెల్ల - పెక్కు విధములఁ బ్రణుతింతు ప్రియముతోడ॥
సర్వ॥ ౪॥ కమలాప్తకోటిప్రకాశమై జగములు వెలుగు
చునుండు నీ వెండికొండ - మునికోట్లకును ముక్తి మూల
మైసారమై విఖ్యాతి నెక్కె నీ వెండికొండ-విరించాదులకా
ధారమై నిత్యవిభవంబులిచ్చు నీ వెండికొండ - జంభారి
మొదలగు న సకల దేవతలకు వినుతింప దరమె నీ వెండి
కొండ - వెలయ బ్రహ్మాండమైన నీ వెండికొండ - వేల్పు
లకు నెల్ల గండినీ వెండికొండ॥ సర్వ॥ ౫॥ కలహంస
కలకంఠ గండభేరుండాది పక్షులకిగువు నీ పర్వతంబు-
సింహశార్దూలాది జీవరాసులకెల్ల ప్రాణసంరక్షణ నీ
పర్వతంబు - ఘనరత్నములచేత కల్ప వృక్షములచే
ఫలితమైయొప్పు నీపర్వతంబు- మణిమంత్రసిద్ధులు మఱు
మాయతపసులు- పరగరక్షించు నీపర్వతంబు- గరుడగం
ధర్వయక్ష కిన్నరకులాధిపతుల కెల్లనుతండ్రినీపర్వతంబు॥
సర్వ॥ ౬॥ బసవన్నపాదముల్ భక్తితో పూజించి పండి
తారాధ్యుల ప్రస్తుతించి-శివనాగమయ్యను ప్రసిద్ధిగాగా

నిరూఢి మడివాలుమాచదేవునికి మ్రొక్కి - కిన్నరబ్ర
హ్మయ్య కీర్తించి కీర్తించి - భల్లాణరాయుని భజన
జేసి - కుమ్మరగుండయ్య గోరి ప్రార్థించియు చిరితొం
డ భక్తుని సేవలంది - ప్రమథవర్గంబుల శ్రీపాదపద్మ
ములకు - శరణు శరణార్థియని మ్రొక్కి సన్నుతింతు॥
సర్వ। ౨॥ నీపట్టణపుదేవి నిఖిలలోకములలో ఆధారమ
య్యెజీవాత్మలకును - నీమూర్తిపుట్టుండు నిఖిలవిద్యల కెల్ల
సద్గురుస్వామియై సంభవించె - నీజటాజూటంబు నెలకొ
న్న చంద్రుండు పరిపూర్ణకళలచే ప్రసిద్ధికెక్కె - నిలలా
టంబున నివసించియుండిన వైశ్వానరుడులోక వంద్యుడ
య్యె - నీప్రభావంబు లెన్న నేనెంతవాడ - అప్రమేయుండ
వాక్యుండవయ్యనీవు। సర్వ॥ ౩॥ హరిసుర బ్రహ్మాదులష్ట
దిక్పాలకుల్ మిమ్ముబూజలుచేసి మెరసిరయ్య - అస
మాక్షుడే దైవ మంచును మిముగొల్చి ముని సమూహం
బులు ముఖ్యులైరి-నీలకంఠుడుమాకు నిష్ఠ వేల్పని మిమ్ము
జెందిరినవనాటసిద్ధులెల్ల - తుంబురునారదాదులుమిమ్ము

గొనియాడి యానందభరితులై యఖిలదిశల - మరియు
బ్రహ్మాండకోట్లు నీమాయలోన - జన్మసాఫల్యము క్తులై
చెలగుచుండు॥ సర్వ॥ ౯॥ విశ్వలోకేశ్వర వినునీవుమా
తండ్రి కాత్యాయనీదేవి కన్నతల్లి - పన్నగాభరణమీ
భక్తసేబాంధవుల్ పంచాక్షరీమంత్ర పఠనచేత - రూఢికె
క్కినయట్టి రుద్రాక్షమాలికల్ ఘనమైన రత్నాలకంఠ
మాల - పార్వతీరమణామీభసితత్రిపుండ్రంబు త్రిభువ
నంబులయందు దేజరిల్లు - యింక మీ వాంఛనంబులు
యెన్నదరమె - వేయిమోముల ఫణిలోక విభునికైన॥
సర్వ॥ ౧౦॥ ఏదేవుపూజించి యింద్రాదిసురులెల్ల స్వర్గా
దిలోకప్రశస్తులైరి - యేదేవుపూజించి యిందిరారమ
ణుండు కలయలోకంబుల కర్తయయ్యె - యేదేవుపూ
జించి యిక్ష్వాకుకులులైన చక్రవర్తులుమోక్ష సరవిగ
నిరి - యేదేవుపూజించి హిమవంతుడధికుడై పర్వతం
బులకెల్ల కర్తయయ్యె - అట్టి దేవాది దేవుండ వైన
మిమ్ము యభయహస్తంబు వేడెదయాదరించు॥సర్వ॥౧౧॥

శ్రీగిరిభ్రమరకాశి విశ్వపతిరాణి యన్నపూర్ణవిశాలాక్షి
గొలచి - కాంతాశిరోమణి కంచికామాక్షమ్మ కమలా
క్షీ బెజవాడకనకదుర్గ - కాళహస్తీశ్వర కామినిరత్నంబు
నను గన్న తల్లి యానందవల్లి-త్రిపురాంతకంబున దేజ
రిల్లుచునున్న పార్వతీదేవమ్మ పద్మనేత్రి- కాళికా శక్తిదల
చిలోకంబులోన- నిమహాత్వమువర్ణింతునిర్మలాత్మ॥ సర్వ॥
పరమేశమీపాద పంకజంబులమీద స్థిరమైనబుద్ధి దయ
శాయవయ్య - నిటలాక్షనీకథాసీకంబులాలించ సుజ్ఞా
నిగా దయజూడవయ్య - ప్రమథానినాథ మీ భక్తులన
గోష్ఠి మన్నించికృపతోటిమనుపవయ్య- నగరాజనిలయ
దీనత్వంబుదొలగించి చేపట్టినన్ను రక్షించవయ్య- యీ
శమీపాదమే కాని యితర మెరుగ - నెన్నివిధములనైన
నన్నేలవయ్య॥ సర్వ॥ ౧౩॥ శాంభవీరమణ నాజన్మపా
వనమయ్యె పంచాక్షరీమంత్రపఠనచేత- భావనాతీత నా
భవరోగములుబోయె పొలుపొంద మీ యనుగ్రహము
చేత - పాపబంధంబులెల్లను బాసిపోయె - యింకయము

కింకరులకును దేనువెరువ॥ సర్వ॥౧౮॥ వేయుగన్నులుగల
విబుధలోకేశుండు ఘనమైనమీమాయ గానలేడు - సృ
ష్టిపుట్టించు రాజీవసంభవుడైన కరమొప్పమీమాయగా
నలేడు - గౌతమకణ్వమార్కండేయసన్ముని గణములు
మీమాయగానలేరు - భువనంబులన్నియు పోషింపజాలిన
నరహరిమీమాయ గానలేడు - మానవులకెల్ల నెరమె
మీమాయదెలియ - యప్రమేయుండనాద్యుండవయ్య
నీవు॥ సర్వ॥౧౯॥ నిఖిలలోకాధీశ నివాసానంబైన వృష
భేంద్రునకు మహావిభవమస్తు - మీనధ్వజారాతి మీకు
లాంగనయైన యద్రినందనకు కళ్యాణమస్తు - శశికళా
మాళి నీజడలలోనెలకొన్న జాహ్నవీనదికినైశ్వర్యమస్తు-
బ్రహ్మాండనాధ నీభక్తసంఘంబైన ప్రమధావలకుమహా
భద్రమస్తు - వీరభద్రేశ్వరునకునువిజయమస్తు - యను
చునర్థింపుచున్నాడ యాదిదేవ॥ సర్వ॥౨౦॥ విశ్వప్రపం
చంబు వెలయంగనిర్మించి జీవరాసులను రక్షింపగలచి -
లోకంబులెల్ల నీకుక్షిలోపలనుంచి లీలావినోదంబు లెల్ల

జూపె - పెక్కురూపములను వెంపెక్కు సొంపెక్కు తెలి
వియనుగ్ధండత తరిపిలేక - జోతిప్రకాశమై శోభిల్లునీమూ
ర్తి చెప్పజూడంగ నచ్చెరువుగాదె - మేరువంకును త్రి
ణమంచు మెరసియుండు - అయ్యనివాదిమూర్తివి యఖి
లములకు॥ సర్వ॥ ౧౭॥ శంభుండు సత్కృపారంభుండుభో
గిసహో సర్వభాండములకు జనకుడితెడు - సుప్రసిద్ధుండు కరు
ణాసముద్రుండు శ్రీవీరభద్రావతారుడై ప్రబలినాడు -
శంకరుండు డద్రిభయంకరవినుతుండు పంకజరిపుమౌళిభ
వ్యమూర్తి - ఈశ్వరుండఖిలలోకేశ్వరుండధికుండు శా
శ్వతుండఖిలాండచక్రవర్తి - అనుచు కొనియాడుచుందురు
మిమ్ము నఖిలదిశల - దేవగంధర్వమునులెల్లదినదినంబు॥
సర్వ॥ ౧౮॥ కైలాసనాధమీకళ్యాణగుణములు పొగడుచు
చప్పన్నభూములందు - ఫాలలోచన వీరభద్రునివిజయ
ముల్ వెలయుంతునయ్య భూవలయమందు - గీర్వాణ
వినుత మీకీర్తిప్రభావంబు దిగ్గేశములబ్రస్తుతింతునయ్య
జగదేకవంద్య మీ శౌర్యప్రభావములెల్ల నెగింతుభూ

మండలముల - వెలయ మీపాదసేవ కావృత్తి జేసి - ప్ర
మథులకు నెల్ల నిత్యంబు బ్రస్తుతింతు॥సర్వ॥ ౧౯॥ శ్రీశైల
నాథరాజరాజసన్నుత ప్రాలేయగిరిజనాప్రాణనాథ - జ
లజాసనస్తోత్ర చంద్రార్కశిఖినేత్ర సూత్రామసంతతస్తో
త్రపాత్ర - నీలకంధరయీశ నిటలాక్షసర్వేశ వాసుకీవ
లయ కైలాసనిలయ - నిఖిలలోకాధార సత్కృత మందార
రభావజసంహార భవవిదూర-తార కర్పూరహారమందార
విహార - తారకాధీశ చందనధవళవర్ణ॥ సర్వ॥ ౨౦॥
కాశీస్థలంబున నాదంబువిడ్చిన్న కైలాసపదవులు గలు
గునంద్రు - శ్రీశైలశిఖరంబు చెలువొంద గనుగొన్న కై
లాసపదవులు గలుగునంద్రు - పత్రిపుష్పముల మిమ్ము
భక్తిపూజించిన కైలాసపదవులు గలుగునంద్రు - మృ
డుడె దైవంబని మీసేవ జేసిన కైలాసపదవులు గలుగు
నంద్రు - గానతలపోసి మీపదధ్యానమునను - విశ్వపతి
వైన మిమ్ము నేవినుతి సేతు॥సర్వ॥ ౨౧॥ వసుమతీస్థలమం
దు వారధులందును తరువులయందు భూవరములందు -

నక్షత్రములయందు నాకలోకములందు ఖగములయందు
గోగణములందు - మృగసంఘములయందు నిగమార్థ
ములయందు శిలలందు హేమాద్రిశిఖరమందు - కల్ప
వృక్షమునందు కమలంబులందును కైరవంబులయందు
కనకమందు - దివ్యవేళలయందు విమానాళి దేజరిల్లు -
ఘనతకెక్కిన గంగోదకములయందు॥సర్వ॥ చెంచు
రూపములు ప్రసిద్ధిగాగైకొని ప్రమథాధిపులనెల్ల భటుల
జేసి - సారమేయంబులై చదువులుగొల్వగా పాటుబా
టలుచుట్టుపాయు మెరయ - ఆ యింద్రకీలాద్రి యతివేగము
ననెక్కి క్రోడంబుపురిద్వారపై గూలనేసి - కోరివచ్చినసునా
సీరునందనుమెచ్చి కోరినవరమిచ్చి కృపదలంచి - దివ్య
బాణంబుకృపజేసి ధీరగతిని-వేలనీవెంట విభవంబువిను
తిజేతు॥సర్వ॥_౧౩॥ శ్రీకంఠుచింతించు చిత్తంబు చిత్తంబు
శివభక్తులతో జేయు చెలిమిచెలిమి - జంగమార్చనజే
యుసౌఖ్యంబుసౌఖ్యంబు పరమేశు జేరెడుబ్రతుకుబ్రతుకు-
కరకంఠుపూజించు కరములుకరములు శంకరుగోనియా

డుచదువుచదువు - గంగాధరునిజూచు కన్నులుకన్నులు
పార్వతీశ్వరుపాదభక్తిభక్తి - - యనుచు శ్రుతులెల్ల లో
కవిఖ్యాతముగను - పలుకుచున్నవిసతతంబు బహువిధ
ముల॥సర్వ॥౨౮॥ త్రిజగంబులకుగంగ రజితాద్రిపైనుండి
కంచికివేంచేసి ఘనతమెరసి - వృద్ధజంగమరూపు వెల
యంగగైకొని చిరితొండవిభునివీక్షించియతని-కొడుకుని
కూరగానడిగినం తటిలోన శిరియాలురక్షింప శీఘ్రము
నను - ప్రమథవర్గములతో ప్రత్యక్షమైమెచ్చి కంచే
డువాడలు కరుణతోడ - వరవిమానంబులెక్కించి వైభ
వమున-వెండికొండకుతోడ్కొని వెలసితయ్య॥సర్వ॥౨౯॥
కైలాసమునునుండి ఘనవైభవంబున భళ్ళాణరాయునిభ
క్తిజూడ - సింధుకటకమునకు శీఘ్రమేతెంచి మిం
డజంగమరూపు మెరయదాల్చి - పొలతికి నొక్కొక్క
పురుషునిగల్పించి యామహారాజేంద్రు నప్పుడు గాంచి -
భూపాలునాకుయిప్పుడు వేశ్యకమ్మన్న యిల్లాలునాకుజూపు
యిచ్చినప్పుడే - పణతిహస్తంబులోకూర్మి పట్టివగుచు -

జనపతికిమోక్ష మొసగిన సదయ హృదయ॥ సర్వ॥ ౨౬॥
ధరలోన పుణ్యతీర్థములకు నెక్కువై వాసికెక్కినీవార
ణాసి - గంగావిశాలాక్షి కాలభైరవులకు వరనివాసంబు
నీవారణాసి - మానవశ్రేణికి మారటకైలాస - వైభ
వోన్నతము నీవారణాసి - సాక్షివినాయక స్వామికియా
నందవార్ధిదేలించు నీవారణాసి - బిందుమాధవభార
తీంద్రియముల కంత - వజ్రమై దూర్య పతకంబు వార
ణాసి॥ సర్వ ౨౭॥ దేవేంద్రవిభవంబు దినకర తేజంబు
యభవనీభక్తుల యందు గలదు - కందర్పరూపంబుఘన
భుజాటోపంబు యభవ మీ భక్తుల యందు గలదు -
కనకాద్రిధైర్యంబుగాదిలిశౌర్యంబు - యభవ నీభక్తుల
యందుగలదు- నిరుపమజ్ఞానంబు మీపద ధ్యానంబు -
యభవ నీభక్తుల యందుగలదు - యరసి చూడంగ
భువనత్రయంబులోన-యంచమీభక్తవనులకుయెదురులే
దు॥సర్వ॥నీయాజ్ఞచేగా నీరజమిత్రుండు విశ్వలోకంబుల
వెలగుచుండు-నీయాజ్ఞచేగాదెనిర్మలకాంతితో హిణీనా

ధుంధుమారునకెక్కె - నియాజ్ఞచేగాదె నిఖిలమైభవముల
గీర్వాణనాథునకుకెక్కె - నీయాజ్ఞచేగాదెనిష్కళం
కాత్ముండుపవనుండు సత్యసంపన్నుడగుట - యగ్నిదే
వుండుతమమవనుశాదు తెల్ల-నిమహాత్మ్యంబువలన రాణించు
వారు॥ సర్వ॥ ౨౯॥ రాజీవములుభానుగాన్యరాకగోరినయట్లు
కువలయంబులుచందురిగోరినట్లు - హంసలు కొలనుల
కాపేక్షబడునట్లు చిలుకలుఫలము కాసించినట్లు - తెర
గొప్పపూదేనె తేటిగోరినయట్లు కోకిలంబులువనముగోరి
నట్లు - నలినాక్షితనపాణినాథుగోరినయట్లు గోవులు
పశిరికగోరినట్లు - పార్వతీనాథమీపాదపద్మసేవ - కోరి
నాచిత్తమున్నది కృపనుజూడు॥ సర్వ॥ ౩౦॥ సత్యసంధుడు
హరిశ్చంద్రభూపాలుండులీలతో భూచక్రమేలుచుండు -
దేవేంద్రుడొకనాడు యావశిష్ఠాదుల ప్రశ్నగావించిన
పంతమునను - వినికౌశికుడు కోపమున వసిష్ఠునితోడ
తర్కించిశివుగాంచిదానమడిగి - మాయలుపన్నినమరి
మరవస్థచే పణతిగోల్పడివీరబాహుజేరి - వున్నయారాజు

మెచ్చి ప్రసన్నుఁడగుచు - చెలఁగిపట్టాభిషేకంబుచేసినావు
సర్వ॥3౧॥ కుమ్మరగుండయ్యగుణములుపొగడంగ యుత
రాజునకునైన నలవియగునె - మడివాలుమాచయ్యమ
హిమలువర్ణింప యంబుజాసనుకైన నలవిగాదు - కులకే
తబ్రహ్మయ్యఘనతవర్ణింపంగ యలబృహస్పతికైన నలవి
గాదు - శిరియాలుశేఖరుశివభక్తి వినుపింప యమరుల
కెల్లనునలవిగాదు - సాంఖ్యతొండయ్యభక్తి విశ్వాస
మహిమ- పొదిలనిమ్మవ్వగుణములుపొగడదరమె॥ సర్వ॥
3౨॥ సాహసంబునఘోరసంగ్రామభూమిలో సామజా
సురుబట్టి సంహరించి - యధిక రౌద్రంబునయంధకాసు
రుద్రుంచియమరులకెల్లను నభయమొసగి - వ్యాఘ్రాసు
రునిబట్టి శీఘ్రమేవధియించి వానిచర్మంబునువలువజేసి -
మిగులగర్వించిన మృత్యువక్త్రంబు దా కాలదన్నికీల
నణచిమించి - యల్లలోకంబులెల్లనువెల్లివెలయ॥ సర్వ
గుణధామ॥ 33॥ నీవంటిదైవంబునినుబోల వేల్పులుబయో
లోకమునలేఁడుయెంచిచూడ - నీవంటికారుణ్యనిధిభక్త

సులభుండు - నే లోకమున లేరు యెంచిచూడ - నీవంటి
ఘనపుణ్యనిపుణుండు నిలయుండు నే లోకమున లేరు యెం
చిచూడ - నీవంటి సర్వజ్ఞ నిర్వాణభర్తయు నే లోకమున
లేరు యెంచిచూడ - నీవె బ్రహ్మాండ వేల్పువు నిర్ణయింప-
సర్వగుణధామ॥ ౩౮॥ శ్రీ రాధ్రేశ యనుని సృష్టికర్తను జేసి
కమలసంభవు లేఖకరుని జేసి జంభాసురారిని స్వర్గాధిపతి
జేసి యగ్ని దేవుని మహాప్రాజ్ఞ జేసి ధర్మరాజును శిక్షధారు
నిగా జేసి రా - త్రించరుని యశ్వరాతు జేసి - వరుణుని
సాగరవల్లభుగా జేసి పవనుని సత్యసంపన్ను జేసి - దీవితో
యకుని సంగడిగా జేసి - వెలయనీశానుఘనము గావించి
తయ్యా॥ సర్వ॥ ౩౯॥ గోరాజగమన నీగుణము లెన్ని నచో
ట సకలరత్నంబులు సాటిరావు - కల్యాణమూర్తి నీకరుణ
యెన్నినచోట జలనిధులెన్నైన సాటిరావు - ధవళాంగ
మీమహాధైర్యమెన్నినచోట శైలంబులెన్నైన సాటి
రావు - రజితాద్రినిలయ మీరౌద్రమెన్నినచోట సకల
బ్రహ్మాండముల్ సాటిగావు - యింక మీశౌర్యగుణము

లుయెన్నఁగరమె - షణ్ముఖసంభవగీర్వాణపతులకైన॥సర్వ॥
౩౬॥ గంగాధరుడుమాకుముంగొంగురత్నంబు గౌరీశ్వ
రుడుమాకుకల్పతరువు - నీలకంఠుడు మాకు నెనరైన
చుట్టంబుగజచర్మధరుడు మమ్మేలువేల్పు - ఫాలలోచ
నుడు మాపాలిటిదైవంబు పరమేశ్వరుడుమాకుప్రాపు
దాపు - మృత్యుంజయుడుమాకు మేరువశిఖరంబు శశి
శేఖరుడుమాకు ప్రాణవిభుడు - ఘనుడుకైలాసపతి
మమ్ముఁగన్నతండ్రియనుచు గొనియాడుచున్నాడ నభవ
నిమ్ము॥ సర్వ॥ ౩౭॥ మడివాలుమాచయ్య మాదిరాజ
య్యను శివనాగమయ్యను జేరికొల్తు - కిన్నరబ్రహ్మయ్య
కేశిరాజయ్యను సిద్ధరామయ్యనుచేరికొల్తు - బర్నిగుం
డాబిబ్బ బాచయ్యగారిని సిరియాలువల్లభు జేరికొల్తు -
శంకరదాసయ్య సాంఖ్యతోండయ్యను చిరితొండభక్తుని
జేరికొల్తు - మఱియుచవుడయ్యగారిని సోమవిభుని -
సింధుభల్లాణరాయుని జేరికొల్తు॥ సర్వ॥ ౩౮ ॥ శ్రీమంతు
లైసుఖస్థితిని నుండెటివారు పరిపూర్ణకళలచే బరగు

వారు - గోమేధికములు గైకొనిధరించినవారు విద్యా
ప్రవీణులై వెలయువారు - గంభీరమూర్తులై ఘనతకె
క్కినవారు ఘనపుణ్యమూర్తులై గాంచువారు - యానం
దవార్ధిలో నాడుచుండెడివారు పుత్రపౌత్రులవృద్ధిబొం
దువారు - పూర్వమునమిమ్ము బంగారుపుష్పములను -
పూజగావించిధాత్రిలో పుణ్యులైరి॥ సర్వ॥ ౩౯॥ భావిం
పమీపాదపద్మసంసేవయు సేయంగగలిగె యీజన్మము
నను - నాపుణ్యవశమున నానావిధంబుల నీపద్యశతకం
బుసేయగలిగె - మదిదీరమానవ లోకంబునందును కో
ర్కెలీడేరమిముగొల్వగలిగె - నాభాగ్యమహిమచేమీ
భక్తవరులతో ప్రియగోష్ఠినుండంగ పెంపుగలిగె -
యింకసంశయమేది నాకేలచింత - కంటికైవల్యపదవి
మీకరుణచేత ॥ సర్వ॥ ౪౦॥ ఏవేళమీపాదసేవచేసిన
వారుకైవల్యసౌఖ్యంబుగన్నవారు-ఏవేళమీపాదసేవ
జేసినవారు నైశ్వర్యసంపన్నులయినవారు - ఏవేళ
మీపాదసేవజేసినవారు పట్టాభిషిక్తులై బరగువారు -

గో వేళమీపాద సేవ జేసిన వారుభూచక్రమందు బెంపొందు
వారు - వసుధ నే వేళమిము గొల్చునారి కెల్ల - యెనుగు
గావచ్చు కైవల్యపదవులందు సర్వ॥ ౨౧॥ మూర్ధ్వ
ముఖంబుగా మూవాలు కలపోసి గగనంబు చూచిన గాన
రావు - పకనయోగంబెల్ల పాటించి చూచిన కన్నులకిం
పైన గాన రావు - చదువులలోన మీజాడగని యెదమంటి
గప్పిన మాయ చేగానరావు - జపతపంబుల చేత జాడగని
యెదనంటి చేజిక్కు వెంపైన గానరావు - యింక నీమూ
ర్తి గానగ నేది బుద్ధి - చింత లేకుండ జేసి రక్షించవయ్య॥
౨౨॥ కలధౌతగిరియందు కనకాద్రియందును హిమవంత
మందు శేషాద్రియందు - రజతాచలమునందు వింధ్య
పర్వతమందు - సంజీవనీముఖ్య శైలమందు - మాల్య
వంతమునందు మందరాచలమందు - వలనొప్పు పూర్వ
పర్వతమునందు - యతులితంబుగ త్రికూటాద్రియందు -
చక్రవాళాద్రియందు ప్రశస్తముగను - తేజమైయున్న మీ
దివ్యమూర్తి మహిమ॥ సర్వ॥ ౨౩॥ లీలతో యనబడి వాల్గు

లక్షలజీవ రాసియోనులబుట్టి చెలగుచుండు - కర్మజీవుం
డనై ఘనదుష్కృతంబుల బొరలుచుబహుచింతబొంది
బొంది - యజ్ఞానచిత్తుండనై కొంతకాలంబుసుఖదుఃఖము
లచేతస్రుక్కి స్రుక్కి -దిక్కెవ్వరును లేక దేవమీంభక్తులశర
ణంబువేడుచు జగతిమీంద - నున్నజీవుడఘనతామసోత్త
ముండ - నన్నుమన్నించిరక్షించునగజనాథ॥ సర్వ॥ ౮౮॥
జగములన్నియు నేలు సర్వేశ్వరుండవు మునులకువరమిచ్చు
మోక్షపతివి - భక్తులరక్షింప బంగారుకొండవు దీనుల
పోషింప దేవమణివి - నరులకుసిరులిచ్చునవనిధానంబవు
వేల్పులనేలుదై వేశ్వరుడవు - యఖిలజీవులపాలిటియమృ
తవారాసివి గంధర్వులకునెల్ల కల్పతరువు - వయ్యనీమా
య తెలియంగ నలవిగాదు - సకలబ్రహ్మాదిసురలకు సం
యములకు॥ సర్వ॥ ౮౯॥ అంగనేపాళకర్నాట భూముల
యందు సాళ్వపుళిందదేశములయందు - కాశ్మీరవంగ
విదర్భదేశములందు విధేయపౌండ్ర భూవలయమందు-
కర్నాటలాట కొంకణరాజ్యములయందు - సరిలేనిమధ్య

దేశములయందు - పాంచాలబర్బరపాండు భూముల
యందు - మాళవద్రవిడ భూమండలముల - స్వామివై
మించి లోకప్రశస్తముగను - వెలసిపూజలు గైకొన్న
వేల్పువయ్యా। సర్వ॥ ౨౬॥ శివ శివాయనిమిమ్ము జింహాలో
నుడివిన ఘోరపాతకములు జేరవెరచు - శంకరాయని
మిమ్ము సన్నుతి జేసిన భవరోగభయములు పారిపోను -
పురహరాయనిమిమ్ము పూజించినంతలో భేతాళగణ
ములు భీతిఁగొందు - భవహరాయనిమిమ్ము బ్రస్తుతిచేసిన
గ్రహగతులన్నియు కడకుబోవు - మరియుపంచాక్షరీ
మంత్ర పఠనచేత - ఝడిసి భూతంబులన్నియు బెదరి
పోవు - సర్వగుణధామ॥ ౨౭॥ శ్రీవిరూపాక్షవసిష్ఠవిశ్వా
మిత్రదూర్వాసగౌతమస్తోత్రపాత్ర - భూతనాయకశేష
భూషణనర్వేశభీమ ప్రతాపగంభీరమూర్తి - దహన
లోచన దేవదానవమందార సుందరకోటిప్రసూనబాణ-
వాసభువనాకార యతులరౌద్రాకార యసహాయశూర
వీరావతార - తావకనగదాసజగదేకధారణ - భారతీ

నాథ పూజిత పాదయుగళ॥ సర్వ॥ ౭౮॥ శ్రీమల్లికార్జున
స్వామినిపాడఁగంటి భ్రమరాంబ నిత్యవైభవముగంటి -
బంగారుగోపుర ప్రాకారములుగంటి కమనీయవృషభ
టెక్కెములుగంటి - నటియించుబంగారు ఖంబులపాడ
గంటి భృంగీశ్వరాదులబిరుదుగంటి - కడునొప్పు తాళ
గంగనుపాడఁగంటి పంచమఠంబుల ప్రభలుగంటి - వీర
భద్రేశ్వరుఁడున్నట్టి విధముగంటి శ్రీగణాధీశుపాడఁగంటి
చిత్తమలర॥ సర్వ॥ ౭౯॥ బసవరాయుని నెక్కి ప్రమథ
వర్గములతోరమణించు నీల కంఠంబుతోడ - ఫాల
నేత్రంబుతో పార్వతీదేవితో ఫణిరాజకంకణ ప్రభల
తోడ - పొందుగాభూతిత్రిపుండ్ర రేఖలతోడ మరుత్రి
శూలహస్తంబుతోడ - జహ్నుకన్యానదీచంద్ర జూటం
బుతో భద్రవారణచర్మపటముతోడ - శీఘ్రమునవచ్చి
లోక ప్రసిద్ధముగను మిమ్ము పూజించుభక్తుల మెత్తు
వయ్య॥ సర్వ॥ ౮౦॥ పరమపుణ్యులులోక పావనులత్యంత
జ్ఞానాధిపతులు మీభక్తవరులు - ప్రతివాదిమానవ పర

భద్రేభసింహస్థులు భవరోగవైద్యులు మీ భక్తవరులు - దూషణాదనుజ సందేహవిభ్రమఖండ నానుసన్నిభులుమీ భక్తవరులు - అపారదుర్జనసంతానవార్జవితతికినెల్ల భాను సన్నిభులుమీ భక్తవరులు - ముక్తిప్రదతవశ్యకరులు మీ భక్తవరులు - పరమసత్కీర్తనకరులు మీ భక్తవరులు॥ సర్వ॥ ౫౦॥ జాహ్నవీగంగను జడలందోపలనుంచి కైరవాప్తునిపువ్వుగా ధరించిఅనలుని ఫాలనేత్రంబుగ ధరియించి-భసితత్రిపుండ్రంబు పరగదీర్చి - హాలాహలము కంఠమందున ధరియించి వాసుకుని భూషణముగా ధరించి- వామభాగమునందు పార్వతిశోభిల్ల సింహాసనం బెక్కి శ్రీకరముగ-దేవతాకోటినిమ్ము ప్రార్థింపగాను - రాజ్యభారంబుపాలించు రాజవయ్య॥ సర్వ॥ ౫౧॥ కమనియ్యయాత్రుడే కలయందుబెంపెక్కి కందర్పచంద్రుల ఘనతజెంది - ప్రతిబింబమూర్తియై భానుతేజంబున భూపాలకులచేత పూజలంది - కుటిలవాదులనెల్ల కోలాహలముచేసి శరణాగతత్రాణ బిరుదుమెరసి - సద్గురు

స్వామివై సర్వజ్ఞమూర్తివై శైవమతంబురంజిల్లజేసి -
చతురుడైనట్టి భూలోకశంకరుడవు - పరమపుణ్యుండు
శ్రీగురు బసవవిభుడు॥ సర్వ॥ ౫౩॥ కరిచర్మ ఖట్వాంగ
కామజమద భంగశంకరధవళాంగ శరణుశరణు - కప
టనాటక సూత్రికమనియ్య శుభగాత్రజంభారి సుత
హోత్ర శరణు శరణు - పరమపావనపుణ్య ప్రావీణ్య
గుణగణ్య జగదేకలావణ్య శరణు శరణు - పంకజోదరు
హాణ బ్రహ్మాండనిర్మాణ - సన్నుతగీర్వాణ శరణుశరణు-
జహ్నుకన్యానదీజూటశరణుశరణు- శశికళామాళిధూర్జటి
శరణు శరణు॥ సర్వ॥ ౫౪॥ ఏచందమున నైన నేణాంక
శేఖర నీకృపాదృష్టి మన్నించవయ్య- యేచందమున నైన
యేణాంకశేఖర మహిమీద తలపుయేమరకుమయ్య -
యేచందమున నైన యేణాంకశేఖరు దురితవర్గము బార
దోలవయ్య - యేచందమున నైన యేణాంకశేఖరలీల
తోనన్ను పాలించవయ్య - ముక్తిదయసేయుమే చంద
మునను నీవు - నాగురుస్వామిగనినాడ నమ్మినాడ॥

సర్వ॥ ౫౫॥ స్వామిద్రాక్షా రామభీమేశ్వరానీవు కరుణా
మాంపాలనుగలుగవయ్యా - మన్నించి బెజవాడ మల్లి
ఖార్జున దేవ కరుణామాంపాలను గలుగవయ్యా శరణార్థి
కూడలి సంగమేశ్వరులింగ కరుణామాంపాలను గలుగ
వయ్యా - ధాత్రిలోవిలసిల్లు ధరణికోటమరేశ కరుణ మా
పాలను గలుగవయ్యా - యాగమోత్తుంగ శ్రీకాళహస్తి
లింగ - కంచి ఏకాంబరేశ్వర కావవయ్యా॥ సర్వ॥ ౫౬॥
బాపురే బ్రహ్మయ్య బడవర బ్రహ్మయ్య కెన్నర బ్రహ్మయ్య
గోరిగలచి - మరాళిగమారయ్య ముగ్ధసంగయ్యనుమాది
రాజమల్లడు మదిగలంతు- చెన్నోందు రేవణ సిద్ధేశ్వ
రయ్యను మరలుసిద్ధేశ్వరు మదిగలంతు-పరశోర రా
మయ్య పండిత స్వాములమరియు సద్భక్తితో మది
దలంతు - మళియరాజయ్య మహిమలు మదిగలంతు-
మిమ్ము నుతియింతు శ్రీ గురుమూర్తియనుచు॥సర్వ॥౫౭॥
కాశిపురాధీశ కైలాసకంధర వేదాంతవేద్య శ్రీ విశ్వ
నాథ - స్థిరముగాజాహ్నవితీరమందుండిన వృషభవా

హాన కాశివిశ్వనాథ - బ్రహ్మాండనాయకా భరణనీల
గ్రీవ విధిసన్నుతా కాశివిశ్వనాథ - తాండవనాడంబరదంతి
చర్మాంబర విశ్వజ్ఞనాధారవిశ్వనాథ - వీరభద్రావ
తార శ్రీవిశ్వనాథ - వెలయుమమ్మేలవయ్య శ్రీవిశ్వ
నాథ సర్వ॥ ౫౦॥ భూలోకమున మిమ్ముబోలు దైవము
లేదు వీక్షింపనీవంటి వేల్పులేదు - ప్రణుతింపనీవంటి
ప్రాణబంధువులేదు యెచ్చోట మీవంటి హితుడు లేదు -
సేవింపనీవంటి సృష్టికర్తయు లేదు పాలింపనీవంటి ప్రభువు
లేదు - వర్ణింప నీవంటి వక పుణ్యనిధిలేదు వెదకిన మీ
వంటి విభుడు లేదు - నిఖిలకారుణ్యమూర్తివి నీవెగాక
కోరనీవంటి వేల్పులు విశ్వమందు॥ సర్వ॥ ౫౧॥ జగతిలో
గురులింగ జంగమార్చితుడను పరికింపశివపూజ పరుడ
నేను - భావింపజంగము పాదసేవకుడను వడయుడే
దిక్కునియున్నవాడ - వడయుడే మాపాలి వుడురాజధ
రుడింక వడయుడే పెన్నిధి వసరమాకు - వడయుడే మమ్మే
లువృషభేంద్ర గమనుండు - గణుతింపవడయుడే కర్త

మాకు - కారణంబైన వడయుడే కల్పతరువు - కారణం
బైనవడయుడే కామధేను॥ సర్వ॥౬౦॥ పుట్టినప్పుడే మిమ్ము
పూజింపలేనైతి దిట్టతనమున మిమ్ము దెలియనైతి - బాల
త్వమున మిమ్ము ప్రార్థింపలేనైతి యవ్వనంబున మిమ్ము
నెరుగనైతి - కొంతకాలము మిమ్ము గుర్తెరుగలేనైతి
నీమీఁదచిత్తంబు నిలుపనైతి - మూర్ఖుండనై మిమ్ము
మ్రొక్కంగలేనైతి చేరిమీసేవయు సేయనైతి - వార్ధి
కంబున మీపాదవాంఛ బొడమె - నిన్నుగానియాడు
చున్నాడ నన్నునేలు॥ సర్వ॥౬౧॥ వేదశాస్త్రంబులు వె
యివేలువిధముల భర్గుడేదయివమని పల్కుచుండు -
నానామునీంద్రులు నవనాథసిద్ధులు మీ ముద్రధారులై
మెరసినారు - కమలాసనాదులు గరుడ గంధర్వులు
మిమ్ము బస్తుతిజేసి మెరసినారు - సర్వగీర్వాణులు సద్భక్తు
లై కొలచి వొనర మీభృత్యులై యున్నవారు - భువనకర్త
వు భర్తవు పుణ్యమూర్తి - వైన మీమహిమ తెలి
యంగ నలవియగునె॥ సర్వ॥౬౨॥ చెలగి బ్రాహ్మణహిం

సచేసినవాడైన కడుహీనుడగు మాతృగమనుడైన - మగువల వధియించు మానవాధముడైన శిశువులశిక్షించుచెనటిదైన - గోహత్య జేసినకుటిల వర్తనుడైన మద్యపానముసేయుమనుజుడైన - కైలాట కాడైన కనకచోరకుడైన ఖలుడైన నాచార హీనుడైన- కాశిలో తనువు వీడ్కొన్న గలుగు ముక్తి - సౌఖ్యకరమైన మీరున్న సరణి నుండు॥ సర్వ॥ ౬౩॥ అఖిల లోకారాధ్యుడై యొప్పుచుండిన బసవన్న నెప్పుడు బ్రస్తుతింతు - బిరుదు వక్కాణించు జాలుని గెలచిన బసవన్న నెప్పుడు బ్రస్తుతింతు - శైవలోకాలహాలనుతీవంతుండైన బసవన్న నెప్పుడు బ్రస్తుతింతు - పాల్కురికి సోమేశుపాలగల్గినయట్టి బసవన్న నెప్పుడు బ్రస్తుతింతు- బాహుబలుడైన బసవన్న బ్రస్తుతింతు - భక్తమందార బసవన్న బ్రస్తుతింతు॥ సర్వ॥ ౬౪॥ దేవతారాధ్య మీ దివ్యప్రభావంబు మహిమీద బొగడంగమాకుదరమె - భూరిప్రతాప మీపుణ్యచారిత్రంబు మీప్రసంగముసే

యు మాకుదరమె - మేరువకొండను మీరున్నకైలాస-
మార్గంబు వర్ణింప మాకుదరమె - లోకైక విఖ్యాతి
లోల మీ భక్తుల మహిమలు పొగడంగ నూకుదర
మె - దురితసంహారమాకును దోచినట్లు ♦ సంతతము
మిమ్ముగొనియాడ నాతరంబె॥ సర్వ॥ ఉన్న మూర్తుమా
గణము-మాపు దీనరాగుకుంకైన సద్గురుస్వామిని సన్ను
తింతు - దుర్లోకషభయములు ద్రుంచి వేసిన యట్టి
సద్గురు స్వామిని సన్నుతింతు-కరుణాకటాక్షంబుగలకల్ప
వృక్షంబు సద్గురుస్వామినిసన్నుతింతు-సత్యసంకల్పుడైన
విస్తారయశు-సద్గురుస్వామి నెప్పుడుసన్నుతింతు॥సర్వ॥ఉఉ
అనఘాత్ముడగు మల్లికార్జున పండితారాధ్యుల మహి
మలురచనసేయ - నలవిగా హరివిరించాదులకైనను -
దానవవర మహా మునులకైన - యట్టి మహాత్ముండు
నట్టికొనకానాడు - బహుశిష్యగణములు బలసికొలువ -
యారూఢిగాను దాక్షారామములోపల విప్రవాదముగెల
చివినుతికెక్కె - వున్నయావున్నమూర్తి నాహృదయ

మందు - నిత్యమానంబుదలచి వర్ణింతునయ్య ॥సర్వ॥
ప్రేమతో నెప్పుడుబిల్వ పత్రీశునిపాద పద్మంబులు భక్తి
గొల్తు - మాపాలగల్గిన మాశివభైరవు పాదపద్మంబులు
భక్తిగొల్తు - శిష్యసంఘముల పోషించిన గురుమూర్తి
పాదపద్మంబులు భక్తిగొల్తు - హరపంచాక్షరీ యాన
తిచ్చిన గురునిపాద పద్మంబులుభక్తిగొలుతు - రాత్రి
యును పగలుయునుబిల్వ పత్రవిభుని - పాదపద్మంబులకు
నేనుభక్తిగొల్తు ॥సర్వ॥౬౯॥ పరమపంచాక్షరీప్రణవంబు
జపింపింపనెల వెరింగింపవే నీలకంఠ - ప్రాపుదాపుగ
మహాపతులసామంతుల నీభక్తులనుజేయు నీలకంఠ - శివ
మాపకులనెల్ల శీఘ్రమేయముడున్న నిలయంబునకుపంపు
నీలకంఠ - మేదినీస్థలమున మిముగొల్చువారిని నిత్యంబు
రక్షించు నీలకంఠ - నీవెమమ్మేలు వేల్పునీలకంఠ - నీవె
మాపాలి గురుడవు నీలకంఠ॥ సర్వ॥ ౬౯॥ కడుభయం
కరమైన కాలకూటముచూచి చక్రాయుధుండు విరాశర
ణాజొచ్చె - హాలాహలజ్వాల లంటిరాగనుజూచి చతు

13482